క్లుప్తంగా

వాహనదారులు జాగ్రత్తలు తీసుకోవాలి

ధర్మపురి : వాహనదారులు రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీఐ రమణమూర్తి సూచించారు. మండలంలోని తిమ్మాపూర్‌కు చెందిన కొందరు వాహన డ్రైవర్లకు యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి అనిల్ ఆధ్వర్యంలో పోలీస్‌స్టేషన్‌లో సుమారు 50 మంది డ్రైవర్లకు రూ.5 లక్షల విలువ గల ప్రమాద బీమా ఇన్సూరెన్స్, ఐడీ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. వాహనదారులకు ధ్రువపత్రాలు ఉండాలని, మద్యంతాగి వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ మల్లేశం, పిట్టల నరేశ్, ముత్తుర్ల సత్తన్న, కాళ్ల రవీందర్, భూమయ్య, తదితరులున్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

కోరుట్ల: కోరుట్ల నియోజకవర్గంలో ఇళ్లు లేని నిరుపేదలందరికీ స్థలాలు పంపిణీ చేసి పట్టాలివ్వాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి డిమాండ్ చేశారు. కోరుట్లలో డబుల్ బెడ్‌రూం ఇళ్లకోసం వేలాది మంది దరఖాస్తులు చేసుకుంటే వంద లోపు మాత్రమే మంజూరు చేశారని పేర్కొన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇండ్ల స్థలాలు పంపిణీ చేసేలా ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు చర్యలు చేపట్టాలన్నారు. బీఎస్పీ జిల్లా కార్మిక విభాగం కన్వీనర్ తెడ్డు శేఖర్, పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ ముజాహిద్, మండల అధ్యక్షుడు మారంపల్లి శ్రీధర్, నాయకులు నీలకంఠ, సంజీవ్, అర్జున్, రాము తదితరులు ఉన్నారు.

తహసీల్దార్‌కు వినతి

కథలాపూర్: బీమారం మండలకేంద్రంలోని ఏనుగుకుంట చెరువుకు మరమ్మతులు చేయించాలని తహసీల్దార్‌కు స్థానిక నాయకులు గురువారం వినతిపత్రం అందజేశారు. గతేడాది కురిసిన వర్షాలకు చెరువు కట్ట తెగిందని, వందలాది ఎకరాల్లో సాగుచేసిన వరి పొలాలకు నష్టం జరిగిందన్నారు. చెరువు తెగి ఏడాది అయినా మరమ్మతులు చేయించుకోవడం సరికాదన్నారు. ఇప్పటికైనా మరమ్మతులు చేయించాలని నాయకులు గుగ్గిల్ల రవిగౌడ్, శివకుమార్, శ్రీనివాస్, సురేశ్, గంగారెడ్డి, రాజ్ మహ్మద్ తహసీల్దార్ ఎం.డీ యూసుఫ్‌ను కోరారు.

విజయవంతం చేయాలి

మల్లాపూర్ : దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి గందమాల నాగభూషణం, కో–కన్వీనర్ బలవంతుల సురేశ్ మాదిగ అన్నారు. గురువారం మండలంలోని చిట్టాపూర్‌లో ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ దోనపాల్ నరేశ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈనెల 27న జిల్లా కేంద్రంలో నిర్వహించే మందకృష్ణ మాదిగ బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు, మండల ఇన్‌చార్జి బుచ్చయ్య మాదిగ, సర్పంచ్ సాయికుమార్, మెట్‌పల్లి డివిజన్ ఇన్‌చార్జి మోతె సుధాకర్, కోరుట్ల మండల ఇన్‌చార్జి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

22న మండల సమావేశం

పెగడపల్లి: మండల సాధారణ సమావేశం ఈనెల 22న మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 11:30 గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పుల్లయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ శోభ అధ్యక్షతన జరిగే సమావేశానికి సభ్యులు, అధికారులు సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.

'కేజ్‌వీల్స్‌తో రోడ్డెక్కితే చర్యలు'

బుగ్గారం: కేజ్‌వీల్స్‌తో రోడెక్కితే చర్యలు తప్పవని ఎస్సై సందీప్ అన్నారు. గురువారం ఆయన పోలీస్‌స్టేషన్‌లో మాట్లాడుతూ.. ఒకవేళ కేజ్‌వీల్స్‌తో రోడ్డెక్కాల్సి వస్తే వాటికి పట్టీలు అమర్చుకోవాలన్నారు. లేకపోతే జరిమానాలు, కేసులు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికే మండలంలోని పలువురు ట్రాక్టర్ యాజమానులకు జరిమానాలు విధించడంతో పాటు కేసులు కూడా నమోదు చేసినట్లు తెలిపారు. ట్రాక్టర్ డ్రైవర్లకు సరైన ధ్రువపత్రాలు ఉండాలన్నారు. మైనర్లు వాహనాలు నడిపినా, నిబంధనలు పాటించనివారిపై చర్యలు తప్పవన్నారు.

పంచాయతీలకు నూతన భవనాలు

- నిర్మాణాలు పూర్తయితే తొలగనున్న ఇబ్బందులు
- ప్రారంభానికి సిద్ధంగా కొన్ని, నిర్మాణంలో మరిన్ని భవనాలు
- ఒక్కో భవనానికి రూ.20 లక్షలు మంజూరు
- జీపీ భవనాలకు మరిన్ని నిధులు పెంచాలని డిమాండ్


బతికపల్లిలో నిర్మాణంలో ఉన్న పంచాయతీ భవనం

పెగడపల్లి: శిథిలావస్థలో ఉన్న గ్రామ పంచాయతీలను తొలగించి వాటి స్థానంలో కొత్త పంచాయతీల భవనాలు నిర్మాణాలు చేపట్టారు. మండలంలో 23 గ్రామ పంచాయతీలుండగా ఏళ్లక్రితం నిర్మించడంతో వీటిలో కొన్ని భవనాలు శిథిలావస్థకు చేరాయి. శిథిలావస్థలో ఉన్న భవనాల స్థానంలో కొత్త భవనాలు నిర్మించేందుకు ఉపాధిహామీ పథకం ద్వారా రూ.20 లక్షల చొప్పున మంజూరు చేశారు. రెండేళ్ల క్రితమే పెగడపల్లి, ఆరవెల్లి, కీచులాటపల్లి, లింగాపూర్, రామభద్రునిపల్లి గ్రామాల్లో భవనాలు పూర్తిచేసి వినియోగంలోకి తెచ్చారు. తాజాగా రాజరాంపల్లి, మ్యాక వెంకయ్యపల్లి, నామాపూర్, నర్సింహునిపేట, వెంగళాయిపేట, బతికపల్లి గ్రామాలకు నిధులు మంజూరయ్యాయి. రాజరాంపల్లి, మ్యాక వెంకయ్యపల్లిలో భవన నిర్మాణ పనులు పూర్తయి ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. బతికపల్లి, నర్సింహునిపేట, వెంగళాయిపేట, నామాపూర్ గ్రామాల్లో భవన నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. దోమలకుంట, శాలపల్లి, సుద్దపల్లి, అయితిపల్లి, నందగిరి ఎల్లాపూర్, ల్యాగలమర్రి గ్రామాల భవనాలకు నిధులు మంజూరు చేయాలని ఆయా గ్రామాల సర్పంచులు అధికారులను కోరుతున్నారు. ఇంకా పాత భవనాలున్న చోట అవి సరిపోక పాలకవర్గ సమావేశాలు, గ్రామసభలకు ఇబ్బందిగా ఉన్నాయి. సొంత భవనాలున్నా అవి శిథిలావస్థకు చేరడంతో స్లాబ్ పెచ్చులూడి ఎప్పుడు మీద పడుతాయోనన్న భయంతో కొత్త భవనాల నిర్మాణాలు చేపట్టారు. పూర్తిగా శిథిలావస్థలో ఉన్నచోట కొత్త భవనాలు మంజూరు చేయడంతో ఆయాగ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సొంత భవనాలతో అన్ని ఇబ్బందులు తొలగిపోతాయని పేర్కొంటున్నారు. ఉపాధిహామీ నిధులతో చేపట్టిన జీపీల కొత్త భవన నిర్మాణాలు టెండర్ పద్ధతిన కాకుండా నామినేషన్ పద్ధతిన నిర్మిస్తున్నట్లు పంచాయతీరాజ్ ఏఈ శంషేర్ అలీ తెలిపారు. మండలంలో మంజూరైన జీపీ భవనాలు త్వరగా పూర్తయ్యేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. అయితే ఉపాధిహామీ నిధులతో బిల్లులు త్వరగా రావడం లేదనే ఉద్దేశంతో జీపీ భవనాలను నిర్మించేందుకు ఎవరూ ముందుకు రావడం లేదని తెలుస్తోంది. రూ.20 లక్షలు సరిపోవడం లేదని బడ్జెట్‌ను పెంచాలని సర్పంచులు కోరుతున్నారు.

నిధులు పెంచాలి



గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలకు ఉపాధిహామీ నుంచి విడుదల చేస్తున్న రూ.20 లక్షలు సరిపోవడం లేదు. మరో రూ.5 లక్షల వరకు అదనంగా వెచ్చిస్తేనే భవనం నిర్మాణం పూర్తయ్యేటట్లు లేదు. రూ.25 లక్షలకు పెంచాలి.

– తాటిపర్తి శోభారాణి, సర్పంచ్ బతికపల్లి

ఆనందంగా ఉంది



నామాపూర్ కొత్త పంచాయతీ భవనానికి నిధులు మంజూరు చేయడం ఆనందంగా ఉంది. శిథిలావస్థలో ఉన్న భవనంలో పంచాయతీ కార్యాలయం నిర్వహించడంతో ఇబ్బందులు ఎదుర్కొన్నాం. నూతన భవన నిర్మాణంతో ఇబ్బందులు తప్పుతాయి.

– ఇనుగంథ్ల కరుణాకర్ రెడ్డి, సర్పంచ్, నామాపూర్

బిల్లులు చెల్లించాలి



ఆరునెలల క్రితం జీపీ భవనం నిర్మించినా ఇప్పటికీ పూర్తిస్థాయిలో బిల్లులు రాలేదు. మంజూరైన రూ.20 లక్షలు ఎటు సరిపోలేదు. మరో రూ.6 లక్షల వరకు ఎక్కువగా ఖర్చు చేయించి సగం వరకే బిల్లు చెల్లించారు. పెండింగ్‌లో ఉన్న బిల్లు చెల్లించాలి.

– సాయిని సత్తమ్మ, సర్పంచ్ రాజరాంపల్లి

సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం


సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

కోరుట్ల: పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సురభి నవీన్ కుమార్ మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డిని అరెస్టు చేయటంతో పాటు పలువురు బీజేపీ నాయకులను గృహ నిర్బంధించడాన్ని ఖండిస్తున్నామన్నారు. బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంబేద్కర్ కూడలి వద్ద

మల్లాపూర్ : మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద బీజేపీ మండలశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిరసన నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. బీజేపీ మండల అధ్యక్షుడు ముద్దం సత్యనారాయణగౌడ్ పాల్గొని మాట్లాడారు. కిషన్‌రెడ్డితో పాటు బీజేపీ కార్యకర్తల అరెస్టును ఖండిస్తున్నట్లు తెలిపారు. బీజేపీ జిల్లా కార్యదర్శి ఎర్ర లక్ష్మీ, బీజేవైఎం మండల అధ్యక్షుడు పందిరి నాగరాజు, నాయకులు పుప్పాల మహేశ్, మండ స్వామి, సారుగు దేవయ్య, అంజమ్మ, రాజు, గంగాధర్ పాల్గొన్నారు.

తహసీల్ చౌరస్తాలో..

జగిత్యాలటౌన్ : బాటసింగారంలోని డబుల్‌బెడ్ రూం ఇళ్ల పరిశీలనకు వెళ్తున్న కిషన్‌రెడ్డిని పోలీసులు అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ భారత సురక్షా సమితి సభ్యులు నల్ల బ్యాడ్జీలు ధరించి జగిత్యాల తహసీల్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఇక్కడ భారత్ సురక్షా సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు మాట్లాడారు. భాసుస జిల్లా అధ్యక్షుడు అక్కినపెల్లి కాశీనాథం, సింగం గంగాధర్, సిరిపురం గంగాధర్, ఎన్నమనేని శ్రీనివాస్ రావు, చంద సుగుణాకర్ రావు, మల్లికార్జున్ తదితరులున్నారు.

ఇబ్రహీంపట్నంలో..

ఇబ్రహీంపట్నం: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని పోలీసులు అరెస్టు చేయడం పట్ల మండల కేంద్రంలో బీజేపీ నాయకులు ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. నాయకులు పంతంగి వెంకటేశ్, సవర్తి వేణుగోపాలాచారి, పుప్ప మహేందర్, గుండేటి శేఖర్, చెట్లపల్లి కిషోర్ తదితరులున్నారు.

గాంధీ విగ్రహం వద్ద..

రాయికల్: మండలంలో బీజేపీ శ్రేణులు పలు చోట్ల నిరసన చేపట్టారు. కిషన్‌రెడ్డిని అరెస్టు చేయడంపై పట్టణశాఖ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఇటిక్యాలలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. బీజేపీ నాయకులు వేణు, తిరుపతి, ఆకుల మహేష్, తిప్పిరెడి రాజశేఖర్, శ్రీకాంత్‌రెడ్డి, రవి, తిరుపతినాయక్, భూమేశ్, శంకర్, రామకృష్ణ, రొట్టె శ్రీధర్, విజయ్‌రెడ్డి, సత్తయ్య, బయ్యని అంజయ్య, సాయికుమార్, లోకిని స్వామి, అర్జున్, రంజిత్, రాజేందర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి: పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద బీజేపీ నాయకులు సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. నియోజకవర్గ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్, పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేశ్, నాయకులు జేఎన్ వెంకట్, సురభి నవీన్, గుంటుక సదాశివ్, దొనికెల నవీన్, తదితరులున్నారు.

అవార్డులు అందజేత


ప్రశంసాపత్రం అందుకుంటున్న కథలాపూర్ ఎస్సై కిరణ్‌కుమార్

కథలాపూర్ (వేములవాడ): జిల్లాలో ముగ్గురు ఎస్సైలకు ఎన్‌ఫోర్స్‌మెంట్ అవార్డులను ఎస్పీ భాస్కర్ చేతులమీదుగా గురువారం రాత్రి అందజేశారు. నెలనెలా పోలీస్‌స్టేషన్ల వారీగా విధులను సక్రమంగా నిర్వర్తించి రికార్డుల్లో నమోదు చేయడంపై జిల్లా పోలీస్ అధికారులు పరిశీలిస్తారు. జిల్లాలోని కథలాపూర్ ఎస్సై కిరణ్‌కుమార్, పెగడపెల్లి ఎస్సై సతీశ్, ధర్మపురి ఎస్సై దత్తాత్రి జిల్లాస్థాయిలో ప్రతిభ చాటారు. గురువారం ఎస్పీ కార్యాలయంలో ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు.

బీఆర్‌ఎస్ నాయకుల నిరసన

సారంగాపూర్: వ్యవసాయానికి మూడు గంటల కరెంటు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మండలకేంద్రంలోని రైతు వేదికలో రైతులతో కలిసి బీఆర్‌ఎస్ నాయకులు నిరసన చేపట్టారు. సమావేశంలో జెడ్పీటీసీ మేడిపల్లి మనోహర్ రెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గుర్రాల రాజేందర్ రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ కోల శ్రీనివాస్, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు జోగినపల్లి సుధాకర్ రావు, సర్పంచ్ ఢిల్లి రామారావు, విండో చైర్మన్ ఏలేటి నర్సింహా రెడ్డి, రైతు సంఘం నాయకులు సాయిని తిరుపతి, తదితరులు ఉన్నారు.

దళారులను ఆశ్రయించొద్దు

మెట్‌పల్లి: మున్సిపల్ కార్యాలయంలో ధ్రువీకరణ పత్రాల కోసం ప్రజలు దళారులను ఆశ్రయించవద్దని చైర్‌పర్సన్ రాణవేని సుజాత అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆమె మాట్లాడుతూ.. ఇంటి నిర్మాణ అనుమతులు, ఇంటి నెంబర్లు, జనన, మరణ, మోటేషన్, ట్రేడ్ లైసెన్స్ తదితర వాటికి ప్రభుత్వం నిర్దేశించిన ఫీజు మాత్రమే ప్రజలు చెల్లించాలన్నారు. వీటికి కార్యాలయ ఉద్యోగులు ఫీజు కంటే ఎక్కువగా వసూలు చేస్తే 98666 38585 నెంబర్‌లో తెలపాలన్నారు.

ఓటరు నమోదుపై అవగాహన

పెగడపల్లి: ఓటరు నమోదు, సవరణలపై బీఎల్‌వోలు అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ కృష్ణచైతన్య పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం బీఎల్వోలకు అవగాహన సదస్సు నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటరుగా నమోదు చేయించాలన్నారు. ఓటరు నమోదు, తొలగింపు, అంశాలపై ఆర్పీలు రమేశ్, కృష్ణమోహన్ అవగాహన కల్పించారు. డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐలు శ్రీనివాస్, అనిల్ పాల్గొన్నారు.

పేద కుటుంబానికి చేయూత

ధర్మపురి : పట్టణానికి చెందిన కళోజ్జల సుజాత కొన్నేళ్ల క్రితం మృతిచెందగా ఆమె జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు ఓ పేద కుటుంబానికి స్నానాల గది, మరుగుదొడ్డిని నిర్మించి ఇచ్చారు. సుజాత కొన్నేళ్ల క్రితం మృతిచెందగా పేద కుటుంబానికి రూ.40 వేల వరకు సాయం చేయాలన్న తపనతో కుటుంబ సభ్యులు ధర్మపురికి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేశ్‌ను సంప్రదించారు. మండలంలోని బోదర నక్కల చెరువు గూడెంకు చెందిన తట్ల వెంకన్న– భీమక్క వృద్ధ దంపతుల కుమారుడు రోడ్డు ప్రమాదంలో గాయపడి కర్రసాయంతో నడుస్తున్నాడు. వీరికి అవసరమైన స్నానాల గది, మరుగుదొడ్లు నిర్మించి ఇవ్వాలని రమేశ్ కోరారు. దీనికి సుజాత కుటుంబ సభ్యులు ముందుకొచ్చి ఇటీవల రూ.38 వేలతో నిర్మాణం పూర్తి చేయించి అందించారు. ఈ సందర్భంగా వారిని పలువురు అభినందించారు.

సంక్షిప్త వార్తలు

✦ ఆర్థికసాయం అందజేత

కోరుట్ల : పట్టణంలోని మార్కండేయ వీధి అంగన్‌వాడీ కేంద్రం1లో పనిచేసే ఆయా అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబానికి గురువారం తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రూ. 20 వేలు ఆర్థిక సాయం అందజేశారు. అంగన్‌వాడి టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

✦ శ్రమదానం

కథలాపూర్: మండలంలోని తాండ్ర్యాలలో ఊర చెరువు కట్ట వద్ద రాళ్లతో తెట్టెను కట్టే పనులను వడ్డెర సంఘం సభ్యులు, యువకులు శ్రమదానం చేశారు. చెరువు పక్కన పల్లె ప్రకృతి వనం ఉండటంతో కట్ట తెగి అందులోకి నీళ్లు రాకుండా ఉండేందుకు రాళ్లతో తెట్టెను నిర్మించారు. ఈ సందర్భంగా వారిని సర్పంచ్ గడీల గంగప్రసాద్ అభినందించారు.

✦ బీజేపీ లీగల్ సెల్ కన్వీనర్‌గా శ్రీనివాస్

కోరుట్ల రూరల్ : నియోజకవర్గ బీజేపీ లీగల్ సెల్ కన్వీనర్‌గా పట్టణానికి చెందిన సుతారి శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ బి.ప్రవీణ్ కుమార్ సుతారి శ్రీనివాస్‌ను నియమించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సురభి నవీన్‌కుమార్ పార్టీ కార్యాలయంలో నియామకపత్రాన్ని శ్రీనివాస్‌కు అందించారు. బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

✦ పాఠశాలల్లో ఫాగింగ్

వెల్గటూర్ : జిల్లా మలేరియా కార్యాలయం ఆధ్వర్యంలో మండలంలోని కస్తూర్బా బాలికల విద్యాలయం, మోడల్ స్కూల్, జ్యోతిబా పూలే గురుకుల విద్యాలయాల్లో ఫాగింగ్ నిర్వహించారు. జిల్లా మలేరియా కార్యాలయ సబ్ యూనిట్ శ్రీధర్, వెల్గటూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సీహెచ్‌వో జగన్నాథం, హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాస్, ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి కృషి


భూమిపూజ చేస్తున్న జెడ్పీటీసీ, నాయకులు

జగిత్యాలరూరల్: మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని అర్బన్ జెడ్పీటీసీ మహేశ్ అన్నారు. గురువారం మోతె శివారులోని సర్వేనెం. 557లో రిటైల్ చేపల మార్కెట్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. మత్స్యకారులు ఆర్థికాభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం ఉచిత చేపపిల్లలతో పాటు, చేపల వ్యాపారం నిర్వహించుకునేందుకు వాహనాలు ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ చురకంటి స్వప్న, ఎంపీటీసీ రొక్కం రాజశేఖర్ రెడ్డి, ఉపసర్పంచ్ వెంకటేశ్, రైతుబంధు మండల కన్వీనర్ జుంబర్తి శంకర్ పాల్గొన్నారు.

రైతు పక్షపాతి సీఎం కేసీఆర్

- బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కల్వకుంట్ల సంజయ్‌కుమార్


మాట్లాడుతున్న కల్వకుంట్ల సంజయ్‌కుమార్

మల్లాపూర్ : వ్యవసాయాన్ని పండుగగా మార్చి సీఎం కేసీఆర్ రైతు పక్షపాతిగా నిలిచారని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కల్వకుంట్ల సంజయ్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలోని ముత్యంపేట రైతువేదికలో ఏర్పాటు చేసిన రైతుసదస్సులో జెడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఏటా ఉచిత విద్యుత్ కోసం రూ.10,500 కోట్లు వెచ్చిస్తోందన్నారు. రైతుబంధు, రైతు బీమా, 24 గంటల కరెంట్ వంటి పథకాలతో బీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుంటే కాంగ్రెస్ నేతలు ఓర్వలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ కుట్రలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలన్నారు. కాంగ్రెస్‌కు మద్దతిస్తే ఉచిత విద్యుత్ పథకాన్ని రద్దుచేస్తారని హెచ్చరించారు. జెడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ కాటిపెల్లి సరోజన ఆదిరెడ్డి, వైస్ ఎంపీపీ గౌరు నాగేశ్, రైతుబంధు కమిటీ మండల అధ్యక్షుడు కొమ్ముల జీవన్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ తక్కల్ల నరేశ్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మైదాసు శ్రీనివాస్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ఏనుగు రాంరెడ్డి, సర్పంచులు బొల్లం కృష్ణవేణి, భూక్య గోవింద్ నాయక్, సయ్యద్ హైదర్, ఉప సర్పంచ్ అల్లూరి మహేశ్ రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్, సీనియర్ నాయకులు కాటిపెల్లి ఆదిరెడ్డి, గంగాధర్, దొడ గంగనర్సయ్య, చింతల రమేశ్, బొల్లం పవన్ కల్యాణ్, రైతులు పాల్గొన్నారు.

'జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి'


ఇబ్రహీంపట్నంలో నిరసన తెలుపుతున్న జీపీ సిబ్బంది

మెట్‌పల్లి: పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉస్మాన్ డిమాండ్ చేశారు. పట్టణంలో కార్మికుల సమ్మె శిబిరాన్ని గురువారం ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీల్లో పని చేస్తున్న సిబ్బందిని క్రమబద్ధీకరించాలన్నారు. వాసాల రాములు, గణపతి, రమేశ్, అంజయ్య, విజయ తదితరులున్నారు.

రాయికల్: ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలో కారోబార్‌లు, పారిశుధ్య కార్మికులు, ఒంటికాలిపై నిరసన తెలిపారు. ఇక్కడ రాజేందర్, ప్రశాంత్, మహిపాల్, శంకర్, శ్రీను, రమేశ్, జలేందర్, తిరుపతి, భూమయ్య, అంజి, రాజేందర్, లక్ష్మణ్, లక్ష్మీ, గంగు, భాగ్యరాజ్యం, సంపూర్ణ, స్వరూప, నర్సయ్య, రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంలో..

ఇబ్రహీంపట్నం : మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట చెవిలో పువ్వులు పెట్టుకొని జీపీ కార్మికులు నిరసన వ్యక్తంచేశారు. గ్రామ పంచాయతీ సిబ్బంది సంఘం మండల అధ్యక్షుడు జగన్, ఉపాధ్యక్షుడు అనంతకుమార్, ప్రధాన కార్యదర్శి రమేశ్, కోశాధికారి నిరేటి రతన్, సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

జ్యోతి బాపూలే ఆశయ సాధనకు కృషిచేయాలి


విగ్రహావిష్కరణలో పాల్గొన్న నాయకులు

మల్లాపూర్ : మహాత్మా జ్యోతి బాపూలే ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని జెడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ రవీందర్ అన్నారు. మండలకేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహావిష్కరణ కార్యక్రమంలో గురువారం పాల్గొన్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతి బాపూలే అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పూండ్ర శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు చిట్యాల లక్ష్మణ్, ముదిరాజ్ సంఘం గౌరవ అధ్యక్షుడు తిప్పనవేణి రాజేశం, పట్టణ అధ్యక్షుడు పల్లి మధు, సభ్యులు కల్వకుంట్ల అంజయ్య, చెరుకు చందు, తిప్పనవేని రాజు, మారంపెల్లి నవీన్, నాయకులు మరిపెల్లి మల్లయ్య, ముదిరాజ్ సింహ సేన యూత్ సభ్యులు పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ వెంకటేశ్

ధర్మపురి : రానున్న ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై అవగాహన కల్పిస్తున్నామని తహసీల్దార్ వెంకటేశ్ తెలిపారు. తహసీల్దార్ కార్యాలయంలో గురువారం తొలిసారిగా ఓటువేసే ఓటర్లకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ..ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడం కోసమే అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని అన్నిగ్రామాల్లో పర్యటించేందుకు మూడు మొబైల్ వ్యాన్లను సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ గణేశ్, సిబ్బంది, యువ ఓటర్లు తదితరులున్నారు.

అప్రమత్తంగా ఉండాలి


గోదావరిని పరిశీలిస్తున్న తహసీల్దార్

ఇబ్రహీంపట్నం : భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గోదావరి పరీవాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ రవి కిరణ్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలోని ఎర్దండి వద్ద గోదావరిని పరిశీలించారు. శ్రీ రాంసాగర్ ప్రాజెక్టుకు 50 వేల క్యూసెక్కుల నీరు చేరుతుండటంతో ప్రాజెక్టు నిండితే గోదావరిలోకి నీటిని విడుదల చేసే అవకాశం ఉన్నందున మండలంలోని కోమటికొండాపూర్, ఎర్దండి, మూలరాంపూర్, బర్దీపూర్, వేములకుర్తి గ్రామాలకు చెందిన గొర్రెల, పశువుల కాపర్లు గోదావరి అవతలి వైపు వెళ్లొదన్నారు. కార్యక్రమంలో ఆర్ఐలు రమేశ్, గంగాధర్, పాల్గొన్నారు.

✦ క్రికెట్ కిట్ అందజేత

కొండగట్టు : మండలంలోని డబ్బు తిమ్మయపల్లికి చెందిన యువకులకు గ్రామ నాయకులు డబ్బు గౌతం రెడ్డి రూ.7వేల విలువగల క్రికెట్ కిట్ సామగ్రిని అందజేశారు. యువకులు సంజీవరెడ్డి నరేందర్ రెడ్డి తిరుపతి, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

నియామకం

పెగడపల్లి: మండల కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని నియమించినట్లు పార్టీ మండల అధ్యక్షుడు రాములుగౌడ్ తెలిపారు. అధ్యక్షుడిగా చాట్ల ప్రశాంత్, ఉపాధ్యక్షుడిగా కట్ల విష్ణు, నేదరి మల్లేశం, ప్రధాన కార్యదర్శులుగా కొత్తపల్లి విజయభాస్కర్, ఐలేని వంశీధర్‌రావు, అధికార ప్రతినిధిగా లింగంపల్లి సత్తయ్య, ప్రచార కార్యదర్శిగా నంది మహేందర్, కార్యవర్గ సభ్యులుగా అంజయ్య, శేఖర్, రాజేశం గౌడ్, కొండ రాములుగౌడ్, శ్రీనివాస్ రెడ్డి, ఎల్లయ్య, అశోక్, కనుకయ్య, మల్లేశం, రాచకొండ లక్ష్మణ్, దిండిగాల రాజు, భోగ భూమయ్య, నియమితులయ్యారు.